

## పరీక్ష హాలులో విద్యార్థులు నిశ్శబ్దంగా వ్రాసుకపోతున్నారు.

ఆ రోజు పేపరు చాలా "ఈజీ"కావడం వల్లా అందరి ముఖాల్లోనూ ఆనందం తొణికిసలాడుతోంది. ఆ రూంకు యిద్దరు "యిన్విజిలేటర్స్"ను వేశారు వారిలో ఒకరు మాథమాటిక్స్ డిపార్టుమెంటుకు చెందిన మాధవరావు. యింకొకరు కామర్స్ కొద్దిగా స్వాహా చేశాడు. ఆ విషయాన్ని గిరి బయటపెట్టి స్టూడెంట్స్ సహకారంతో డిప్యూటీ వార్డెన పదవినుంచి మాధవరావును దింపించేశాడు. అందుకే గిరిపై మాధవరావుకు యెక్కడలేని అక్కసు.

మాధవరావు యిద్దరు ముగ్గుర్ని చెక్ చేసిన తర్వాత గిరిని లేపి జేబులు చెక్ చేయసాగాడు. చెక్ చేస్తున్న మాధవరావు గిరి జేబులోంచి ఓ స్లిప్ బయటికి తీశాడు. అది షేక్స్పియర్ డ్రామా "మేక్‌బెత్" లోని "లేడీ మాక్‌బెత్" కారకర్.

"ఏమిటిది?" గద్దించి అడిగాడు మాధవరావు.

"నో సార్! ఈ స్లిప్ నాది కాదు" ఆశ్చర్యంగా అన్నాడు గిరి.

'అయితే నీ జేబులోకి ఎలా వచ్చింది?'




డిపార్ట్‌మెంటుకు చెందిన సోమయాజులు.

హాల్ టికెట్స్ చెక్ చేసి. స్టూడెంట్స్ పేపర్స్ మీద వేసిన నంబర్లూ, హాల్ టికెట్ మీద నంబర్లూ, బల్లమీద అంటించిన నంబర్లూ సరిచూడడం ముగించేశాక యెవరైనా స్లిప్స్ కానీ తెచ్చి వ్రాస్తున్నారేమోనని హాలంతా కలయచూశాడు మాధవరావు.

మాధవరావుకు ఆ రూంలో ఓ మూల కూర్చొని స్పీడుగా వ్రాసుకపోతున్న గిరి కన్పించాడు. గిరిని చూస్తే మాధవరావుకు కడుపు భగ్గున మండిపోతుంది అందుకు కారణం కూడా లేకపోలేదు. మాధవరావు ఆ కాలేజి హాస్టల్‌కు డిప్యూటీ వార్డెన్‌గా వుండేటప్పుడు హాస్టల్ డబ్బు

"లేదండి నేనసలు దీన్ని నా జేబులోనే ఉంచుకోలేదు."

ఓసారి గిరి ముందున్న ఆన్సర్ షీట్‌ను అందుకొని చూశాడు మాధవరావు. ఆ స్లిప్‌లోని విషయం వున్నదున్నట్లుగానే ఆ ఆన్సర్ షీట్‌లోవుంది. మళ్ళీ గద్దించి అడిగాడు మాధవరావు.

"ఈ 'యస్సే'ను నేను కంఠస్థం చేసి వ్రాశానుసార్. యిది గైడు పేపరు. నేను కూడా యిదే గైడులోని యస్సేను 'బై హార్ట్' చేశాను. ప్రామిస్ సార్! ఈ స్లిప్ నాదికాదు" దీనంగా అన్నాడు గిరి

ఇంతలో ఆ గదిలోకి ఒక సూట్‌వాలా, ఇద్దరు పెద్ద మనుషులు. వాళ్ళతో పాటు యిద్దరు జవానూ ప్రిన్సిపాలూ ప్రవేశించారు. విషయం తెలుసుకొని చకచక

MSCO
మీ మనసుల్ని మురిపించే మంచి పుస్తకాలు
MSCO క్రౌన్ సిరీస్



వెల: 6/-
ప్రేమగా పెంచుకున్న పిల్లిని చచ్చేలా కొట్టటం, వాళ్లను విసరటం, ఉన్నట్టుండి నవ్వటం, ఏడ్వటం... ఇట్లాంటి కుసుమ ప్రవర్తనకి ఇంట్లోవాళ్లు కుంగిపోయారు. దెయ్యం పట్టిందన్నారు... మనసు చలించిందన్నారు. ప్రేమ, ప్రణయ, వయసు, పంతం వీటిమధ్య నలిగి నరకం అనుభవించిన కుసుమ కన్నె జీవితాన్ని, ఆమెపట్ల రాజశేఖరం అనురాగాన్ని ప్రతిబింబించిన ప్రసిద్ధ కన్నడ రచయిత్రి త్రివేణి రచనకి 'కల్యాణి' తర్జుమా!
మీ దగ్గరలోనున్న విక్రేతల నడగండి! లేదా మాకు వ్రాయండి!
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్
సికింద్రాబాద్-500003

## ఇంద్రధనుస్సు

# హిట్లర్ గొంతు



### చర్చిల్ యింట్లో హిట్లర్ కంఠ ధ్వని

ఇంగ్లాండ్‌లో చాలాకాలం క్రితం నివసించిన విన్‌స్టన్ చర్చిల్ ఇల్లు అయిన చార్ట్‌వెల్‌లో ఆయన గురించి ప్రదర్శన చూపెడుతున్నారట. ఈ సందర్భంగానే హిట్లర్ మాట్లాడిన మాటలనుకూడా విని పిస్తారట. హిట్లర్ మాట్లాడిన మాటలు వినడానికి జనం విరగబడుతున్నారు.

### అరుపులో ప్రపంచ రికార్డు

**ఇంగ్లాండ్**కు చెందిన గ్రేసియర్ హాల్ అనే గాయకురాలు అరుపులో ప్రపంచ రికార్డు సృష్టించిందట! ఆమె 108.7 డెసిబుల్స్‌గల అరుపు అరిచి యింతకు ముందు అరచిన 95 డెసిబుల్స్ రికార్డ్‌ని అధిగమించింది.

### మొక్కలూ వైద్యులే

తమకు సంప్రాప్తమయ్యే తెగులు వ్యాధుల్ని నిరోధించే శక్తి ప్రతి మొక్క కలిగివుంటుంది. వ్యాధుల్ని కొంతవరకు అదుపులో పెట్టుకోగలవు. మొక్కలలో అమరివుండే ఈ జీవశక్తిని గూర్చి సోవియట్ శాస్త్రజ్ఞులు చేసిన ప్రయోగాలవల్ల మొక్కజొన్న, గోధుమ, సూర్యకాంతి మొక్కల స్వయం చికిత్సా రహస్యాలు వెల్లడయ్యాయి.

### దింగబర ఆర్టిస్ట్

అమెరికాకు చెందిన కరొలీస్క్నీమాన్ అనే ఆమె దిగంబరంగా పశ్చిమ బెర్లిన్‌కు చెందిన మైక్ స్టీనర్స్ గాలరీ పైభాగంలోని గోడలమీద చిత్రాలు గీస్తోందట. ఈ అమెరికా ఆర్టిస్టును చూడటానికి జనం విరగబడుతున్నారు.



—జయసూర్య పరకాల

అన్ని కాగితాలూ దులిపేశారు. మాధవరావు ఆనందించాడు. గిరి ఆక్రోశించాడు. న్యాయం నోరుమూసుకొంది. ధర్మం చెరలోకి వెళ్ళింది. అశ్రుసిక్త నయనాలతో హాలునుంచి బయటి కెళ్ళాడు గిరి. కానీ మాధవరావే గిరి పాంట్ జేబులో తెలియకుండా తన చేతితో స్లిప్ వేసి బయటికి తీశాడని యెవరికీ తెలియదు.




గొల్లపూడి సర్వేశ్వరుడు

చలి- ఎముకలు కొరికే చలి. హిమాలయాల గుండెల్లో కూడా యింతచలి వుండదేమో!

గుడి అరుగున తాత మూల్గు వీధి చివరన కుక్క మొరుగుడు తప్ప వీధంతా సద్దుమణగి నిశ్శబ్దంగా ఉంది.

తాతకు వొంటిమీద చొక్కా లేదు అస్థి పంజరానికీ, అతనికీ అట్టే తేడా లేదు

ఒంట్లో బలం లేకున్నా జీవితంమీద ఆశ చావలేదు ముసలి పీనుగకు" తిట్టుకున్నాను.

నిశ్శబ్దంలో ప్రళయం చాటుతూన్న మూల్గులూ, మొరుగుడుకూ నిద్దర రావటంలేదు నాకు.

అయిష్టంగానే లేచి మంచినీళ్ళు త్రాగి ప్రక్కమీదకు వాలాను. ఇంతలో మూల్గు ఆగిపోయింది.

కిటికీ నుంచి తొంగి చూశాను. తాతకు దుప్పటి కప్పినట్టుంది. ఎవరి మనస్సో చీకట్లో మేల్కొంచినట్టుంది. చెడురు మల్లే మంచికీ కొదవ వుండదు - రెంటి కాపురమూ మనసులోనే అవటంచేత

తాత నన్ను లేపి "నువ్వు దేవుడివి బాబో....నీ తల్లి కడుపు సలగుండాలి. ప్రాణం తోడే చలిలో దుప్పటిచ్చి నాకు ప్రాణం పోశావు. నిజంగా నీవు దేవుడివి" అంటూ చేతులెత్తి దండం పెట్టాడు తాత.

నవ్వి వూరుకున్నాను. నేను దుప్పటీ కప్పలేదు!

పడుకున్నాను.

* * *

మళ్ళా తాత లేపాడు.

"ఏం దయ బాబూ నీది?.... ఇచ్చినట్టే ఇచ్చి దుప్పటి లాక్కున్నావే!"

"నేను దుప్పటి ఇవ్వాలేదు తీసుకోనూ లేదు తాతా" గట్టిగా అరిచాను.

చుట్టూ చూశాను.

మొత్తం అంతా కలే!